

"తిండికి మొహం వాచినట్లు—కరువొచ్చి పడున్నట్లు—పాడు గోలా వీళ్ళూనూ—ఇంతంత కళ్ళు చేసుకుని...."

విసుక్కుంటూ సణుక్కుంటూ విసురుగా లోపలికొచ్చింది తాయారమ్మ. కొనగలు కట్టిన రుమాలు సోఫాలో పారేసి—తానూ కూలబడింది.

భాగవతం చదువుకుంటున్న విశ్వనాథం గారు తలెత్తి చూసి—పూతనకు అపరావతారంలా ఉగ్రురాలై ఉన్న తాయారమ్మతో 'ఏమిటే—మళ్ళీ ఏం వచ్చింది' అన్నాడు ఉండే బలహీనత మాటల్లో మలచి, ఓపికంతా చూపుల్లో పొదిపి.

రంయ్యిమందుకుంది తాయారమ్మ—రుంజుకుంటూ.

'అహాం. నాకు తెలియక అడుగుతా గాని తిండికి మొహం వాచి ఏడుస్తున్నారంట—ఆ సుబ్బయ్యగారి రావమ్మా, పక్కింటి చుక్కమ్మాను. పెళ్ళి కదిగిన అమ్మాయి ఉంటేసరి—పొడుస్తారు కాకులు పొడిచినట్లు—మన బాధంతా వీళ్ళే భరిస్తున్నట్లు—'

ఇన్ని మాటలూ ఓపిక నిండున్న పోతుమీద కురిసిన వానకాగా యథాప్రకారం విశ్వనాథం తిరిగి ప్రశ్నించాడు.

'ఇంతకూ ఏమన్నారూ—అమ్మాయి పెళ్ళి మాటేనా?'

'ఆహా అదితప్ప ఏమైనా పనుండి చస్తేగా వీళ్ళ మొహానికి. ఏవమ్మా అమ్మాయికి పెళ్ళి మాటేమన్నా అనుకున్నారా అని ఒకళ్ళు—మరి మాకు పప్పన్నం ఎప్పుడూ అని ఒకళ్ళు ఆపేక్షలు ఒలకబోస్తూ ఊహు ప్రశ్నలు—నాకు నిజంగా అరికాలి మంట నెత్తికెక్కింది—ఎప్పుడు బయట పడతానా అని ఊపిరాడక ఉక్కిరి బిక్కిరై చక్కా వచ్చాను. పప్పన్నంట పప్పన్నం—మరీ ఆ చుక్కమ్మను చూస్తే వళ్ళు భగ్గున మండిపోతుంది—చెట్టులా ఎదిగాడు కొడుక్కి తనెప్పుడు చేస్తుందో—మనవాడు మొగవాడు కదా అని ధీమా......"

ఏకధాటిన ఇలా దోణ దోణ పదజాలం పారబోస్తున్న తాయారమ్మతో విశ్వనాథం నింపాదిగా రొప్పుపడిపోతున్న మొహంతో పేలవంగా నవ్వుతూ—మనఃపంజరంలోంచి నిజభావ కపోతాన్ని రెక్కలు విమిరి ముక్తః వదలిపెట్టాడు.

'ఇహ అంతటితో నోర్మూసుకో రణగొణధ్వనిగా ఒకే గోల. అన్నారంటే [illegible] కొడుచుటూ అన్నారు.

పట్నంలో కాలేజీల్లో చదివించాలని పట్టుపట్టి ఆడిందాటగా కానిస్తున్నావు. ఎప్పుడైనా అమ్మాయి మనస్సు గ్రహించావా.

వాళ్ళు పప్పన్నం అడిగారంటే నీయింటి తిండికి మొహం వాచికాదు. నీవు పెట్టే పాటి ఎవరికీ చేతకాకపోలా—మహాలావు పెటకం పెడతావని ఎదురుచూస్తున్నారంతా.—సిగ్గుండాలి మొహానికి"...

పుస్తకభాగవతంలోంచి బ్రతుకుభాగోతంలోకి అడుగుపెడుతూ, ఓపిగ్గా, నిష్కర్ష, నిష్ఠూర్యం, నింద, హెచ్చరికా, కోపం మొదలైనవన్నీ మాటల్లో బట్వాడా చేసిన విశ్వనాథంగారికి ఏం సమాధానం చెప్పాలో తెలీలేదు తాయారమ్మకి.

రుద్ధకంఠంతో—శోకచ్ఛాయల ఛాయతో—ఎర్రబారిన ముఖం 'అయితే తప్పంతా నాదేనంటారు! అందరూ నన్నే అనండి. కాకులు పొడిచినట్టు పొడవండి—' అని తాయారమ్మ హుమ్మస్సంతో కసిగా వెనెల గక్కింది. కన్నీరుగా రాల్చింది.

'పిలిస్తే పలుకుతుంది ఏడుపు—కుళాయి తిప్పినట్టే కన్నీళ్ళు—మీ దుంపతెగ వీటితో సాధిస్తున్నారు కొంపే మీరు' అన్నారు 'హుఁ!' అని నిశ్వసిస్తూ విశ్వనాథంగారు.

'అయితే ఇరవయి నాలుగ్గంటలూ సోఫాలో చతికిలబడి భాగవతాలూ, భారతాలు నాకొంద చదువుతూ కూచుంటే అవుతుంది అమ్మాయి పెళ్ళి—నెత్తిన నోరు పెట్టుకు మొత్తుకుంటున్నా దిక్కులేదు. వాళ్ళ కళ్ళల్లో నిప్పులు పోసుకుని ఆ చుక్కమ్మా నాళ్ళూ అమ్మాయి నైలాన్ చీరలు కడుతుందనీ, రెండు జడలు వేస్తుందని ముక్కుమీద వేళ్ళు మాటిమిగుళ్ళూను, అన్నివిధాలా చేసు చస్తున్నాను, అంతెరూ నన్ను ఆడిపోసుకునే వాళ్ళే.

ఏం అది నైలాన్లు కట్టుకుంటే ఏం? కోసుకుంటే ఏం? పల్లెటూరిగొడ్డల్లే కొప్పు బూశెకట్టి కొనీఅంతబొట్టు పెట్టుకు తిరగాలనా వీళ్ళగోల! దానిష్టం. పట్నం ఫ్యాషన్ల ప్రకారం పాటి ఆపిల్లి... అది కలిసి మెలిసి ఉంటుంది—అదీ వీళ్ళ కడుపు మంటేనా'

విశ్వనాథం గారు భాగవతం మళ్ళీ తెరుస్తూ, కళ్ళజోడులోంచి కొంటెల్యాడి చూపుతో 'ఏమిటే అబ్బ లొడలొడలొడ గొడవ— అన్నారని రుంజుకుంటావు.

[illegible]

తాలూ నీకులోకువ. నామీద విరుచుకుపడతావ్! మాట అంటే తీసుకు తీసుకు వస్తావు. పరే పదలో పల పొయ్యిమీద అన్నం మాడిపోతోందో ఏమో!' అని సణుక్కోబోయారు.

'అహాఁ ఆచుక్కమ్మ కేంపోయేకాలం! అంత చేటువికవికలూ, పకపకలూను, అమ్మాయినీ నన్నూ చూస్తే - మొన్న అది సెలవులకు వచ్చినప్పుడి తే ఏమి తిప్పింది మూతీ ముక్కూ - దీని కొడుకు మాటే వింట చెట్లల్లే, పాక నిట్టాడల్లే పెరిగి, పెళ్ళి పెటాకులూ లేకుండా- వాడికొచ్చినేళ్ళకి నోటిహార్మనీ వాయిస్తూ, బొమ్మల బుష్‌కోట్లు తొడగడంలా! మొగాడై తే, సరి ఏమైనా చెల్లిపోతుంది."

ఆ రాత్రి కురిసిన బ్రహ్మాండమైన వానలో తెల్లవారిపోయింది. బావి దగ్గర నీళ్ళకెళ్ళిన చుక్కమ్మా తాయారమ్మా మూతులు ముప్ఫైమూడు విరుపులు విరుచుకుని ఇళ్ళకు చేరారు.

ఆ రోజు టపాలో రిజిష్టరు ఉత్తరం వచ్చింది విశ్వనాథం పేరిట. ఏదైనా రిజిష్టరు కోసం ఏమిటూ అన్నగా తాయారమ్మ పొయ్యిమీద గిన్నె కాలేసవచ్చి.

తాపీగా చూసి, కళ్ళజోడుతీసి "బలీయసి కేవల మీశ్వరేచ్ఛా"- అంటూ నిట్టూర్చాడు ప్రశాంత వదనంతో విశ్వనాథంగారు.

'ఏమిటండీ' అన్నది ఆదుర్దాగా- తాయారమ్మ.

'వినగానే సంతోషించే ఒపిగోకటి కావాలి నీకూతురుకు మంచిజరుగుతే నీవు సంతోషించగలవా తాయారూ' అన్నాడు విశ్వనాథం గారు సాత్వికునిలా, జీవిత తాత్వికునిలా.

"ఎందుకు కొనందించనండీ మీ పిచ్చి గానీ—ఇంతకూ ఏమయింది - ఏమైనా పైకి జీతం వచ్చిందా కాలేజీలో?"

'ఏమీ లేదు—నీ కోరిక నెరవేరింది- పప్పన్నం అక్కరలేకుండా అమ్మాయికి పెళ్ళయిపోయింది. నీపంతం నెగ్గింది.'

'ఆఁ' అంటూ నివ్వెరపోయింది—తాయారమ్మ. 'ఏమిటండీ మీరంటున్నది' అన్నది తార్వాత తలకిందులై ఆదుర్దాలో అదురుతో.

మరేం లేదు, చుక్కమ్మకొడుకు రమేష్ కలెక్టరయ్యాట మొన్న—నీ అల్లుడయ్యాట్ట నిన్న రిజిష్టర్ పెళ్ళి చేసుకున్నారట ఇద్దరూ. భగవచ్చిత్రం! నీకూ, చుక్కమ్మకూ భగవంతుడు రోగం 'తక్కీ'మని ఒక్కసారి కుదిర్చాడు. నీకు పప్పన్నం పెట్టేబాధ తప్పిపోయింది.

'రమేష్ కలెక్టరా! నా అల్లుడా!' అని ముప్పిరిగొనిపోయింది ఆనందపు ఉప్పెనలో తాయారమ్మ—

"అవాఁ కొడుకు చెట్టూనిట్టాడీని...సిగ్గుండాలి మొహానికి!" అన్నాడు విశ్వనాథం సమయాన్ని సదవకాశం క్రింద వినియోగిస్తూ- చాల్లే ఊరుకోండి మరీను అన్నది తాయారమ్మ.

ఈమాట విన్నావుటే అంటూ సంభ్రమంతో పరుగెత్తుకువచ్చింది రామయ్యగారి సుబ్బమ్మ—చుక్కమ్మగారింటినించి సరాసరి—

"పరెపప్పద లోపలికి, పొయ్యిమీదగిన్నె కాలిపోతోంది—" అన్నారు విశ్వనాథం గారు.

'మరి పప్పన్నం ఎప్పుడూ' అన్నది రామయ్యగారి సుబ్బమ్మ. ★




## గృహ రామాయణం

కొంపలో ముసలమ్మ లున్నారే. వాళ్ళినుచూస్తే అందరికీ అలుసు ఆసంగతి వాళ్ళకి తెలుసు.

ఒకప్పుడు ఒక మనవడు మామ్మను మహాఏడిపిస్తున్నాడు. ఆమెను పేర్లుపెట్టి పిలుస్తున్నాడు. సూటీపోటీ మాటలని విసిగిస్తున్నాడు.

పోనీ వమైనా క్రూరవాడా? కాలేజీలో చదువుతున్న బ్రహ్మచారి. అంటే 'బాచ్‌లర్ ఆఫ్ ఆర్ట్సు'. వ్యంగ్య వైభవమంతా తన వచోలహరిలోనే అలలు రేకుతున్నదని ఆమెమీద తన పాండిత్యమంతా ప్రయోగించాడు.

ఆమె ఉలక లేదు పలక లేదు. మనవడికి సందేహం వచ్చింది. ఏం బామ్మా కోపం వచ్చిందా నేను ఇందాకట్నించీ ఊరికే అవీ ఇవీ అంటున్నానని' అని అడిగాడు.

వెంటనే ఆ బామ్మ 'పల్లుగాలే మాటలకు కోపమెందుకు నాయనా' అని లేచి గిరుక్కున లోపలికి చక్కాబోయింది.

చెంప ఛెడేల్‌మన్నవాడిలా 'ఢీ లా' మొహం పెట్టాడు మనవడు.